అభివృద్ధి, సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

- బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్

బోథ్‌లో నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్

బోథ్, నవంబర్ 6 : బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే గెలిపిస్తాయని బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ ధీమా వ్యక్తం చేశారు. సోమవారం బోథ్ ఆర్వో కార్యాలయంలో నామినేషన్ పత్రాల దాఖలు అనంతరం నాయకులు, కార్యకర్తలతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తనపై ఎంతో నమ్మకంతో బోథ్ అభ్యర్థిగా పోటీ చేయడానికి అవకాశం కల్పించిన సీఎం కేసీఆర్, పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రభుత్వం అమలు చేసిందన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్, ఉచిత కరెంట్, రైతుబంధు, రైతు బీమా, పింఛన్లు, కుల వృత్తులకు ఆర్థిక సాయం, వంటి పథకాలు అమలు చేసిందన్నారు. మరోసారి అవకాశమిస్తే పింఛన్లు, రైతుబంధు పెంపు, గృహలక్ష్మితో నెలకు రూ 3 వేల ఆర్థిక సాయం, రూ 400లకే సిలిండర్, 90 లక్షల పేద కుటుంబాలకు కేసీఆర్ బీమా , అన్నపూర్ణ పథకంతో సన్నబియ్యం, అగ్రవర్ణాల్లోని నిరుపేదలకు రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటు వంటి పథకాలను అమలు చేస్తుందని మ్యానిఫెస్టోలో ప్రకటించారన్నారు. ప్రజలు గత పార్టీల పాలనను, బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనను చూసి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్, జడ్పీటీసీ ఆర్ సంధ్యారాణి, బీఆర్ఎస్ మండల కన్వీనర్లు డీ నారాయణరెడ్డి, కృష్ణారెడ్డి, దేవేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జాదవ్ అనిల్ ఇంట్లో రాజశ్యామల నవచండీయాగం

రాజశ్యామల నవచండీ యాగ పూజలో పాల్గొన్న జాదవ్ అనిల్ దంపతులు

నేరడిగొండ, నవంబర్ 6 : బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ ఇంట్లో రాజశ్యామల సహిత నవ చండీయాగాన్ని సోమవారం నేరడిగొండలోని ఆయన స్వగృహంలో నిర్వహించారు .జాదవ్ అనిల్ దంపతుల చేతుల మీదుగా వేదపండితులు శ్రావణ్‌కుమార్ జోషి , వేదపండితుల బృందంతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా శాంతి పాటం, పుణ్యాహవాచనం, గణపతి,గౌరీ, రక్షాబంధనంతో పాటు నవగ్రహ, వాస్తుయోగిని, క్షేత్రబాలక సర్వతో భద్ర ఆవాహిత మంటప పూజలు నిర్వహించారు. వేదమంత్రాలతో రాజశ్యామల సహిత నవచండీయాగం నిర్వహించారు. యంత్ర కలశ స్థాపన పూజలు చేశారు. అనంతరం హారతి మంత్రపుష్పంతో పూజ కార్యక్రమాలు నిర్వహించారు. మంగళవారం రెండో రోజు హోమం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వేదపండితులు తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహించడం ద్వారా సర్వదోశాలు తొలగిపోయి అఖండ విజయాన్ని సాధిస్తారని శ్రావణ్‌కుమార్ జోషి వెల్లడించారు.

ముదిరాజ్ సంఘం కార్యవర్గం ఎన్నిక



కార్యవర్గాన్ని ఎన్నుకున్న ముదిరాజ్ సభ్యులు

సోనాల, నవంబర్ 6 : సోనాల మండల ముదిరాజ్ సంఘ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా బోయపతి శంకర్, బోండ్ల రాంచందర్, నూతన అధ్యక్షుడిగా గంగాధర్, ఉపాధ్యక్షుడిగా బోయపతి రాము, కోశాధికారిగా బోండ్ల సురేశ్, మణి నరేశ్, ప్రధాన కార్యదర్శిగా తుమ్మ సురేశ్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు భీముడు, రవి, శ్రీధర్, శ్రీనివాస్, రమణ, భోజారాజు, భోజన్న, అశోక్, సృజన్, ప్రేమల తదితరులు పాల్గొన్నారు.

బోథ్: పిప్పల్‌ధరిలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ తుల శ్రీనివాస్, నాయకులు

ఇచ్చోడ: మహిళ ను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గడప గడపకూ బీఆర్ఎస్..

- బోథ్ నియోజకవర్గంలో ముమ్మరంగా ప్రచారం
- ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌కు ఓటు వేసి గెలిపించాలని పార్టీ శ్రేణులు విజ్ఞప్తి

బోథ్: పట్నాపూర్‌లో ఓటర్లకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టో పత్రాలు అందజేస్తున్న జడ్పీటీసీ సంధ్యారాణి

బోథ్, నవంబర్ 6 : ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్న బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఎంపీపీ తుల శ్రీనివాస్ కోరారు. సోమవారం మండలంలోని పిప్పల్‌ధరి, బాబెరతండా, కంటెగాం గ్రామాల్లో నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ఎన్నికల సందర్భంగా సీఎం కేసీఆర్ రూపొందించిన మ్యానిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి అభ్యర్థి జాదవ్ అనిల్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కే ప్రశాంత్, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు బీ శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్‌లు సురేందర్‌యాదవ్, బాబుసింగ్, ఎంపీటీసీలు, మహిళలు, రైతులు పాల్గొన్నారు.

పట్నాపూర్‌లో జడ్పీటీసీ...

పట్నాపూర్ గ్రామంలో బోథ్ జడ్పీటీసీ ఆర్ సంధ్యారాణి ఇంటింటి ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే కరెంట్ కష్టాలు తప్పవన్నారు. సంక్షేమ పథకాలే ధ్యేయంగా పని చేస్తున్న బీఆర్ఎస్ పార్టీని మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ డీ నారాయణరెడ్డి, సర్పంచ్ సుగుణ, సుభాష్, రమణాగౌడ్, బుచ్చన్న, భీంరావ్, గంగాధర్, దేవీదాస్, వాహిద్ పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

ఇచ్చోడ, నవంబర్ 6 : మండలంలోని దేవులనాయక్ తండా, సాత్ నంబర్ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ నిమ్మల ప్రీతమ్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కృష్ణారెడ్డి, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు ముండే పాండు, ఎంపీటీసీ గాడ్గె సుభాష్, మాజీ మండలాధ్యక్షుడు మెరాజ్ అహ్మద్, మాజీ ఎంపీటీసీ నార్వాడే రమేశ్, ఉపసర్పంచ్ శిరీష్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ దయాకర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, గంగాధర్, ఎంపీటీసీ వెంకటేశ్, జాదవ్ విక్రమ్, రామదాస్ రాథోడ్, జనార్దన్, కలీం, సచిన్ జాదవ్, గోనె లక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్: మహిళ ను ఓటు అడుగుతున్న బీఆర్ఎస్ నాయకులు

బజార్‌హత్నూర్‌లో..

బజార్‌హత్నూర్, నవంబర్ 6 : మండల కేంద్రంలోని మైసమ్మ, పోచమ్మ, యాదవగల్లీ, భీమన్న కాలనీల్లో బీఆర్ఎస్ నాయకులు గడప గడపకూ తిరిగి ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దీశి రమణ, చట్ల గజ్జయ్య, అల్కె గణేశ్, నానం రమణ, సూది నందు, సాయన్న, మధుకర్, డుబ్బుల శేఖర్, నారడి మల్లేశ్, తాండ్ర శ్రీనివాస్, వినోద్, రాములు, యువకులు చట్ల తరుణ్, శ్రీమాన్, కల్వ శ్రీనివాస్, పాండురంగ్, సురేశ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

ఇచ్చోడ(సిరికొండ), నవంబర్ 6 : రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని పార్టీ మండల ఉపాధ్యక్షుడు సునీల్ అన్నారు. సిరికొండ మండలంలోని లచింపూర్(బీ), రిమ్మ గ్రామ పంచాయతీ పరిధిలోని తుమ్మలపాడు, రిమ్మ, రాజంపేట, తిమ్మాపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జాదవ్ దినేశ్, పిట్ల విజయ్‌కుమార్, పెందూర్ భగవంత్‌రావ్, శంకర్ పటేల్, నాగోరావ్, హరిప్రసాద్ పాల్గొన్నారు.

సిరికొండలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

విద్యార్థులకు శిక్షణ తరగతులు

ఆదిలాబాద్ రూరల్, నవంబర్ 6 : ఆదిలాబాద్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్స్‌లో పిల్లల కోసం తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా సోమవారం వాలంటీర్లుగా నమోదు చేసుకున్న విద్యార్థులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. అదేవిధంగా వాలంటీర్లను వారి ఇంటికి దగ్గరలో ఉన్నటువంటి పాఠశాలకు కేటాయించారు. వీరు కేవలం శనివారం రోజున బడి పిల్లలకు బోధించాల్సి ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అచ్చి శ్రీనివాస్, విద్యా శాఖ డీఈవో ప్రణీత, రాష్ట్ర రిసోర్స్ పర్సన్ ప్రతాప్, నారాయణ, సుజాత్ ఖాన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు దయాకర్, అధ్యాపకులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించాలి

తాంసి, నవంబర్ 6 : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించేలా కృషి చేయాలని తాంసి సర్పంచ్ స్వప్న-రత్న ప్రకాశ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు క్రీడా సామగ్రి కోసం రూ.10 వేల విరాళాన్ని అందజేశారు. అదేవిధంగా కళాశాల వద్ద ఉన్న ప్లాట్‌ఫారం చెడిపోవడంతో మరమ్మతులు చేపడుతామని సర్పంచ్ తెలిపారు. అనంతరం కళాశాలలో ఏర్పాటు చేసిన బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుదర్శన్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎన్ సంతోష్, అధ్యాపకులు దేవేందర్, మల్లేశ్, రమణ, శశి కుమార్, ఉదయ్‌కుమార్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.